జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
## నిజామాబాద్
శనివారం 25 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## డబ్బుల కోసం స్నేహితుల హత్య

### 24 గంటల్లో రెండు మర్డర్లు

### వారం రోజుల్లో చేదించిన కేసులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** వెయ్యి రూపాయల కోసం ఒక స్నేహితుడిని మట్టు బెట్టిన ఇద్దరు ఆ స్నేహితుడు తమ వెంట రాగా చూసిన మరో స్నేహితుడిని కేసు బయటకు పొక్కకుండా ఉండేందుకు అతడిని నీటముంచి చంపేశారు. 24 గంటల్లో జరిగిన డబుల్ మర్డర్ కేసులను పోలీసులు వారం రోజుల్లో చేదించారు. నిజామాబాద్ ఎసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఎసిపి కథనం

## మూడవ కల్లు డిపో వివాదాలకు...

# తెర పడ్డట్టేనా..







- స్థానికేతరులను చేర్చుకోవడంపై మొదలైన ఆందోళన
- రెండు వర్గాలుగా చీలిన మూడవ డిపో
- ఎక్సైజ్ అధికారులకు పరస్పర పిర్యాదులు
- గీత కార్మికులకు, సభ్యులకు న్యాయం జరిగేనా?
- ఎక్సైజ్ అధికారులకు తలనొప్పిగా మారిన డిపో పంచాయతీ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**
నిజామాబాద్ నగరంలో కొన్నేళ్ల క్రితం ప్రారంభమైన మూడో కల్లుడిపో వివాదాల్లో నిలువడంతో డిపో మూతపడింది. గీత కార్మీకులను తొలగించడం , డైరెక్టర్ పధవులను కోనుగోలు చేయడం, కార్మీకులకు రావాల్సిన మామ్లూ డబ్బులు ప్రతి మూడు నెలలు లేదా అరు నెలలకు ఒక్కసారి కుడా చెల్లించకపోవడం లాంటి వివాదాలున్నాయి. గీత కార్మీకుల శ్రేయస్సు కనుమరుగై ఒక్కటే కుటుంబం పెత్తనం కిందకు డిపోను తెస్తున్నారని గొడవలు షూరు అయ్యాయి. గీత కార్మీకుల స్థానంలో తమ కుటుంబ సభ్యులను, వివిద గ్రామాలకు చెందిన వారిని, పట్టణంకు చెందని వారిని సభ్యులుగా చూపారని డిపోలోని కొందరు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో డిపో రెండు వర్గాలుగా చిలిపోయినది. అయితే రెండుగా చీలిన రెండు వర్గాలు కల్లు ఉత్పత్తి నిలిపివేయడంతో గీత కార్మికులు రోడ్డున పడ్డారు. తమను ఆదుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ను కార్మికులు కోరారు. అయితే ఇటీవల డిపోలోని రెండు వర్గాలు డిపో తెరువాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. వివాదాలకు స్వస్తి చెప్పిన తర్వాతనే డిపో ను ప్రారంభించాలని అధికారులు తేల్చి చెప్పినట్టు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా గత కొన్ని రోజుల క్రితం ఎక్సైజ్ శాఖలోని ఓ ఉన్నత అధికారి ముందు డిపోలోని రెండు వర్గాల గీత కార్మికులకు సంబంధించి బలప్రదర్శన కార్యక్రమం నిర్వహించ్చినట్లు తెలిసింది.

వివరాలు 2లో..

## లబ్దిదారుల ఎంపిక పారాధర్శకంగా జరగాలి

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



## అందరి సహాకారంతో నగర సుందరీకరణ

### - నగర మేయర్ నీతూ కిరణ్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**
అందరి సహకారంతో నిజామాబాద్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దామని నగర మేయర్ నీతూ కిరణ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని ఛాంబర్ లో విలేకరుల సమా వేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్ళీ అవకాశం వస్తే ప్రజలకు మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని,ఈ నెల 27 న మా పాలన పూర్తవుతుందని,మా పాలనలో ప్రజలకు ఏం చేశామో అన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని ముఖ్య ఉద్దేశ్యంతో మీడియా సమావేశం



# డబ్బుల కోసం స్నేహితుల హత్య

## -24 గంటల్లో రెండు మర్డర్లు

## - వారం రోజుల్లో చేదించిన కేసులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** వెయ్యి రూపాయల కోసం ఒక స్నేహితుడిని మట్టు బెట్టిన ఇద్దరు ఆ స్నేహితుడు తమ వెంట రాగా చూసిన మరో స్నేహితుడిని కేసు బయటకు పొక్కకుండా ఉండేందుకు అతడిని నీటముంచి చంపేశారు. 24 గంటల్లో జరిగిన డబుల్ మర్డర్ కేసులను పోలీసులు వారం రోజుల్లో చేదించారు. నిజామాబాద్ ఎసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఎసిపి కథనం ప్రకారం నిజామాబాద్ నగరంలోని మహ్మదీయ కాలనీకి చెందిన ప్లంబర్ పని చేసే అమర్ ఖాన్ అలియాస్ అమ్ము, మహ్మదీయ కాలనీకి చెందిన వెల్డ్ ర్ గా పనిచేసే రియాజ్ ఖాన్, ఆటో నగర్ కు చెందిన కూలి పని చేసే మహమ్మద్ బహదూర్, బాబాన్ సాహెబ్ పహడ్ కు చెందిన కూలి పని చేసే సయ్యద్ యూసుఫ్ లు నలుగురు స్నేహితులు. వేరు వేరు పనులు చేసే నలుగురు స్మశాన వాటిక వద్ద శవాలను కాల్చిన బూడిద సేకరించి అందులో బంగారం, వెండి ని వెతికే పనిచేస్తుండేవారు. ఈ నెల 18న అమర్ ఖాన్, రియాజ్ ఖాన్, మహమ్మద్ బహదూర్ (40) లతో కలిసి బైక్ పై బాబా సాహెబ్ పహాడ్ నుంచి ఆర్మూర్ రోడ్డులో గల విజయ్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద నిజాం సాగర్ కెనాల్ ను అనుకుని ఉన్న స్మశాన వాటికలో బూడిదను సేకరించి మడుగులో కడిగిన వారికి బంగారం, వెండి అనవాళ్లు దొరకలేదు. అక్కడ నుంచి బయలు దేరి మార్గమధ్యలో మద్యం సేవించి గూపన్ పల్లి స్మశాన వాటిక వద్ద బూడిదను సేకరించి పూలింగ్ వాగులో కడిగిన అక్కడ వారికి ఎలాంటి దొరకలేదు. కాని తనకు రూ. 1000 ఖర్చు అయిందని అమర్ ఖాన్, బహదూర్ తో గొడవ పడ్డారు. తర్వాత అమర్ ఖాన్, రియాజ్ ఖాన్ లు బహదూర్ ను చంపుదామని నిర్ణయించుకుని ఓ కట్టె తీసుకోని దానితో పూలాంగ్ ఒడ్డున ఉన్న బహదూర్ తలపై మోది హత్య చేసిన డెడ్ బాడీ నీటిలో పారేసి వెళ్లిపోయారు. 19న బాబాన్ సహబ్ పహడ్ వద్ద యూసుఫ్ నిన్న మీ వెంట వచ్చిన బహదూర్ ఎక్కడ అని అడిగాడు. అప్పుడు అమర్ ఖాన్, రియాజ్ ఖాన్ లు తమతో బహదూర్ వెళ్లేటప్పుడు చూసిన యూసుప్ ద్వారా విషయం బయటకు వస్తుందని అతన్ని చంపాలని పథకం వేశారు. స్నానం చేసి వద్దామని యూసుఫ్ ను నమ్మించి బైక్ పూలాంగ్ బాబాన్ సాహబ్ పహడ్ ప్రాంతంలోని జాలి తలాబ్ కు తీసుకుని వెళ్లి స్నానం చేస్తున్నట్టు నమ్మించి అతడిని నీట ముంచి చంపేశారు. యూసుఫ్ చనిపోయిన విషయం 6 వ టౌన్ పోలీస్ స్టేషన్ లో నీట మునిగి చనిపోయినట్లు కేసు నమోదు అయింది. అయితే నలుగురు మిత్రులు ఇద్దరిలో ఒక్కరు హత్యకు గురికావడం, మరొకరు నీట మునిగి చనిపోవడంతో నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో కేసును ప్రతిష్టాత్మకంగా సాంకేతిక ఆధారాలతో అమర్ ఖాన్, రియాజ్ ఖాన్ లను అదుపులోకి తీసుకోవడం తో ఈ రెండు హత్య కేసు కొలిక్కి వచ్చాయి. అమర్ ఖాన్, రియాజ్ ఖాన్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

# ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలి





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** పర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న ఆర్టిజన్స్ ని వెంటనే కన్వర్షన్ చేయాలని ప్రభుత్వాన్ని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అధ్యక్షురాలు అనిత డిమాండ్ చేశారు. శుక్రవారం ఐదవ రోజు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉన్న నిజామాబాద్ విద్యుత్ సర్కిల్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షల ను ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అధ్యక్షురాలు అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వము ఆర్టిజన్స్ ని రెగ్యులర్ చేస్తామని చెప్పి రెగ్యులర్ చేయలేదని, ఆర్టిజన్స్ కి మోసం చేసిందని, ఆర్టిజన్స్ ని విద్యార్హతలను బట్టి కన్వెన్షన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు, ఉపముఖ్యమంత్రికి ఆర్టిజెన్సీ కన్వర్షన్ చేయాలని వినతి పత్రాలు అందజేశామన్నారు. ఈ ప్రభుత్వము ఆర్టిజన్స్ విద్యుత్ సంస్థలలో గత 15, 20 సంవత్సరాలు నుండి పని చేస్తున్న వారిని కన్వెన్షన్ చేసి వారి న్యాయమైన కోరికల్ని నెరవేర్చే విధంగా ప్రభుత్వం ఆలోచించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా కమిటీ సభ్యురాలు మాధవి, జేఏసీ కన్వీనర్ బట్టు గంగాధర్, రవి, కిరణ్,మురళి, థామస్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ కల్లు డిపో వివాదాలకు

# తెర పడ్డట్లేనా?

స్థానికేతరులను చేర్చుకోవడం పై మొదలైన ఆందోళన

రెండు వర్గాలుగా చీలిన మూడవ డిపో

ఎక్సైజ్ అధికారులకు పరస్పర పిర్యాదులు

గీత కార్మికులకు, సభ్యులకు న్యాయం జరిగేనా?

ఎక్సైజ్ అధికారులకు తలనొప్పిగా

మారిన డిపో పంచాయతీ











**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగరంలో కొన్నేళ్ల క్రితం ప్రారంభమైన మూడో కల్లుడిపో వివాదాల్లో నిలువడంతో డిపో మూతపడింది. గీత కార్మీకులను తొలగించడం , డైరెక్టర్ పధవులను కోనుగోలు చేయడం, కార్మీకులకు రావాల్సిన మామ్లా డబ్బులు ప్రతి మూడు నెలలు లేదా అరు నెలలకు ఒక్కసారి కుడా చెల్లించకపోవడం లాంటి వివాదాలున్నాయి. గీత కార్మీకుల శ్రేయస్సు కనుమరుగై ఒక్కటే కుటుంబం పెత్తనం కిందకు డిపోను తెస్తున్నారని గొడవలు షూరు అయ్యాయి. గీత కార్మీకుల స్థానంలో తమ కుటుంబ సభ్యులను, వివిద గ్రామాలకు చెందిన వారిని, పట్టణంకు చెందని వారిని సభ్యులుగా చూపారని డిపో లోని కొందరు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో డిపో రెండు వర్గాలుగా చిలిపోయినది. అయితే రెండుగా చీలిన రెండు వర్గాలు కల్లు ఉత్పత్తి నిలిపివేయడంతో గీత కార్మికులు రోడ్డున పడ్డారు. తమను ఆదుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ను కార్మికులు కోరారు. అయితే ఇటీవల డిపోలోని రెండు వర్గాలు డిపో తెరువాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. వివాదాలకు స్వస్తి చెప్పిన తర్వాతనే డిపో ను ప్రారంభించాలని అధికారులు తేల్చి చెప్పినట్టు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా గత కొన్ని రోజుల క్రితం ఎక్సైజ్ శాఖలోని ఓ ఉన్నత అధికారి ముందు డిపోలోని రెండు వర్గాల గీత కార్మికులకు సంబంధించి బలప్రదర్శన కార్యక్రమం నిర్వహించ్చినట్లు తెలిసింది. బలప్రదర్శనలో నెగ్గిన వర్గం డిపో స్వాధీనపరచుకొని ప్రారంభించినట్టు తెలుస్తుంది ఇకనైనా కార్మికులకు, సభ్యులకు వారికి రావలసిన నెలవారి వేతనాలను సక్రమంగా ఇస్తారు, లేదోనని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చీలిక వర్గంలో ప్రధానంగా వ్యవహరిస్తున్న ఇద్దరు గీత కార్మికులను సొసైటీ నుండి తీసివేయడం జరుగుతుందని అధ్యక్షుడు చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. మరి గతంలో డిపో సభ్యులకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఎనిమిది మంది స్థానికేతరులను తొలగించాలని నోటీసులు ఇవ్వగా వారిపై బైలా ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి

## - బాలికలు ధైర్యంగా ఉండాలి

## - జిల్లా జడ్జి సునీత కుంచాల



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** బాలికలు ధైర్యంగా ఉండాలని, ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని జిల్లా జడ్జి సునీత కుంచాల సూచించారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులతో కలిసి జిల్లా కోర్టు నుంచి ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించగా న్యాయమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్యంతోపాటు ఇతర సమస్యలు ఏవి ఎదురైనా ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు చెప్పాలని, నెలసరి సమస్యలపై చర్చించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. డీసీపీ బస్వారెడ్డి మాట్లాడుతూ బాలికలు ఇందిరాగాంధీ ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎలాంటి సమస్యలున్నా 1098 కు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలిక ల కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయమూర్తి పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉన్నత స్థాయి లో ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లా జడ్జి కుంచాల సునీతను ఆదర్శంగా తీసుకోవాలని, అభివృద్ధి పథాన అడుగులు వేస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం అర్సపల్లి,గుండారం,మల్లారం, సిర్నాపల్లి పాఠశాలల విద్యార్థినులకు దాతల సహకారంతో సానిటరీ నాప్కిన్ లు అందజేశారు. కార్యక్రమంలో బీసీటీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ,ఉపాధ్యక్షులు విజయ్ కుమార్,మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి,గౌరవ సలహాదారు రమణస్వామి,సత్యనారాయణ,విజయ్ కుమార్,రాజ్ కుమార్ సుబేదార్, న్యాయవాదులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి

### ఎమ్మార్వో శ్రావణ్ కుమార్



**– రెంజల్, జనవరి 24(ప్రజాజ్యోతి ):** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని రెంజల్ మండల ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలో భాగంగా రెంజల్ మండల కేంద్రంలో నిర్వహించినటువంటి గ్రామ సభలో ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియని భూమిలేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని జాబితాలో పేరు రానివారు అధైర్య పడవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకున్నట్లయితే ప్రభుత్వ అధికారులు నిర్ధారణ చేసి అర్హులైనటువంటి వారికి తప్పనిసరిగా సంక్షేమ పథకాలు అందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాజీదు హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



**రాజంపేట (బాన్సువాడ) జనవరి 24 (ప్రజా జ్యోతి)** జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు నిర్వహించిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ బాలికల దినోత్సవం వేడుకలను బాన్సువాడ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, బాలికల ప్రతిభను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతను చాటిచెప్పారు. కార్యక్రమంలో ఆగ్రో చైర్పర్సన్ కాసుల బాలరాజు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఏ. ప్రమీల మేడం, ముఖ్య నాయకులు, అధికారులు, సి.డబ్ల్యూ.సి మెంబర్ స్వర్ణలత, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మహిళా సాధికారత సిబ్బంది, సఖి సిబ్బంది, ఐసిపిఎస్, చైల్డ్ లైన్ సిబ్బంది, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బాలికల హక్కులు, వారి భవిష్యత్తు అభివృద్ధిపై ప్రజల్లో అవగాహన పెంచడంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది.

## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** 28వ డివిజన్ గాజుల్ పేట ప్రజా పాలన వార్డ్ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనా రాయణ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు... ఇందిరమ్మ ఇండ్ల పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గనికి సంవత్సరానికి 3500 ఇండ్లు ఇస్తామని మొదటి విడుత కింద జాగా ఉన్న లబ్దిదారులకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నాం అన్నారు. డివిజన్ల వారిగా జరిగే లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చిన జాబితాలో అవకతోవకలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని వాటిని వార్డు సభలో అధికారులు, కమిటీ సభ్యులు సరి చేయాలనీ అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పార్టీలకు అతితంగా ప్రజలకు అందించాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో గత పదేళ్ల నుండి ఒక్క ఇండ్లు కూడా అర్హులైన వారికీ చెందాలేదని రాష్ట్ర ప్రభుత్వం 3500 ఇండ్లతో పాటు మరో 3500 ఇండ్లు కేటాయించి జాగా లేని వాళ్లకు ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కొత్త రేషన్ కార్డు గత ప్రభుత్వం హయాంలో కొత్త రేషన్ కార్డు లేక చాలా మంది గరిబోళ్ళు సంక్షేమ పథకాలకు దూరం అయ్యారని అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ప్రామాణికం కాబట్టి అర్హులైన వారందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయాలనీ సూచించారు. గత ప్రభుత్వం మాదిరిగా పేరుకు మాత్రమే పథకాలు ప్రవేశపెట్టకుండా త్వరత గతిన లబ్దిదారుల అందరికి సంక్షేమ ఫలాలు అందించలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వంలాగే ప్రజలను మబ్బేపెట్టాలానే ఉద్దేశంతో కేవలం లబ్దిదారుల ఎంపిక జాబితాకే పరిమితం చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేయాలనుకుంటే ప్రజల తరుపున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, స్థానిక కార్పొరేటర్ ఇల్లేందుల మమత ప్రభాకర్, బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో నగర సుందరీకరణ



### - నగర మేయర్ నీతూ కిరణ్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** అందరి సహకారంతో నిజామాబాద్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దామని నగర మేయర్ నీతూ కిరణ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని ఛాంబర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్ళీ అవకాశం వస్తే ప్రజలకు మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని,ఈ నెల 27 న మా పాలన పూర్తవుతుందని,మా పాలనలో ప్రజలకు ఏం చేశామో అన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని ముఖ్య ఉద్దేశ్యంతో మీడియా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి కోసం సహకరించిన మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా,జీవన్ రెడ్డి,బాజిరెడ్డి,మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆగిపోయిన మున్సిపల్ కార్యాలయాన్ని మా పాలన పూర్తి చేశామని గుర్తు చేశారు. కౌన్సిల్ హాల్ ను అద్భుతంగా నిర్మించామన్నారు. రఘునాథ చెరువును నిజామాబాద్ ప్రజలకు బహుమతిగా ఇచ్చామని,రఘునాథ చెరువుకు ఎన్నో డిజైన్లు చేసి నిర్మాణానికి తుది రూపం ఇచ్చామని,ఆహ్లాదం కొరకు రఘునాథ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా రూపొందించామన్నారు. నగరంలో ప్రజల ఆరోగ్యం కొరకు పార్కులలో ఓపెన్ జీమ్,రైల్వే కమాన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అర్ యు బీ నిర్మించిన ఘనత మాది మాకే దక్కిందన్నారు. నగర అభివృద్ధి లక్ష్యంగా పార్టీలకతీతంగా అన్ని డివిజన్లో సిసి రోడ్లు,డ్రైనేజీలు నిర్మించామన్నారు. ఇంటింటికి నల్ల నీరు ఇచ్చేందుకు కృషి చేశామని,నాగారం లో కోటిన్నర రూపాయలతో నల్ల కలెక్షన్లు ఇచ్చామని,పారిశుద్ధ సమస్యలను పరిష్కరించేందుకు 330 మంది కార్మికులను,కొత్త వాహనాలను తీసుకోవడం జరిగిందని,నగర సుందరీకంలో భాగంగా 20 కిలోమీటర్ల మేర సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. నగరంలో అనేక వైకుంఠధామాలు నిర్మించామని,నగరంలో ఐటిఎఫ్ నిర్మించి యువతకు ఉపాధి కల్పించామన్నారు. స్మార్ట్ సిటీకి లాగా నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమారాణి, యమున ఉన్నారు.

## రేషన్ కార్డుల దరఖాస్తు నిరంతర ప్రక్రియ...

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్.

### . అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.




**రెంజల్, జనవరి 24(ప్రజాజ్యోతి ):** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ అన్నారు. శుక్రవారం రోజున రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గల గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామ సభకు హాజరయ్యారు. మరియు సంబంధిత అధికారులు కూడా హాజరై రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇండ్ల జాబితాను పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ ఆలీ చదివి గ్రామస్తులకు వినిపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతనే రేషన్ కార్డు జాబితా వచ్చిందని, జాబితాలో పేర్లు లేని వారు సైతం రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నట్లయితే అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వా నిబంధనల ప్రకారం రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు 10 సంవత్సరాలైనా అర్హులైన వారికి రేషన్ కార్డులు రాలేవని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకురాగా త్వరలోనే అర్హులైన వారికి రేషన్ కార్డులు అందుతాయని అధికారులు ప్రజలకు సమాధానం ఇచ్చారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలకుదరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయానికి సాగు అయ్యే భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని అలాగే జాబితాలోని ఏదైనా అభ్యంతరాలు ఉంటే గ్రామసభ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఒకవేళ జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు కొరకు సంబంధిత అధికారులు కౌంటర్లను ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు రఫీక్ ఏఈఓ అజయ్,రెవెన్యూ అధికారులు గౌతం, తాజా మాజీ సర్పంచ్ ఏకార్ పాషా, మాజీ సర్పంచ్ జావిదోద్దీన్, మండల నాయకులు నితిన్, హాజీ ఖాన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.